

# కాలజ్ఞకి దెబ్బ

**పార్వతమ్మ** పిల్లాడిని పెంచుకుంది. పేరు "చిట్టిబాబు" అని మార్చింది. కనుక పిల్లాడి అసలు పేరు ఏమిటో అడగలేదు మరి!

పిల్లాడిని పెంచుకుంటే, చిట్టి పసికూన అని అనుకునేందుకు అవకాశముండేదేమో! అదేమీ చింత వెయ్యనవసరం లేదు. చిట్టి పదునాలుగేళ్ళ ప్రాయం వాడు. బోర్డు హైస్కూలులో — పొరపాటు— జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు.

పిల్లలులేని పార్వతమ్మ, రంగనాథంగారు చిట్టి బాబును పెంచుకున్నందుకు ఆశ్చర్యపడవలిసిన పని లేదు. ఒక మంచి పని, ఒక సత్కార్యం పార్వతమ్మగారు చేసిందన్నారు. పిల్లాడు కూడా బొమ్మలాగున్నాడన్నారు.

శుభకార్యము, ఘనంగా పిల్లాడ వివాహము జరిపించింది. అంతా సలక్షణంగా జరిగిపోయింది. ఒక సంవత్సరం

**మమత లేని మనిషి లేడు. మనసు తెలియని దశలోనే మొలకెత్తుతుంది మమత. జ్ఞానంతో వృద్ధిచెందుతుంది. ఇంతా అయ్యాక కూడా ఈ మమత చంపుకొని కారణం చేతనో తనకు ఆశ్రయమిచ్చినవారిని, ఎంత ప్రేమ చూపినవారినయినా అమ్మా, నాన్నా అని నోరారా పిలవడానికి ఎలా అంగీకరిస్తుంది మనసు ?**

గతంలోకి జారింది. కాని, దత్తుపోయి రెండేళ్ళు నిండుతూనే చిట్టిబాబు ఆ వరసలో ఒక పర్యాయం మయినాడు.

చిట్టిబాబు పార్వతమ్మ, రంగనాథంగార్లతో కులాసాగా మాట్లాడడు. "అమ్మా, నాన్నా" అని వారిని పిలవడు—అదీ చర్చ.

ఎలా పిలవాలి? తను వాళ్ళకు కొడుకట. వారు తనకు తల్లిదండ్రులుట! వారిని "అమ్మా—" అని "నాన్నా—", అని పిలవాలి. అందులోనే వారికి ఆనందముందట. కాని, తనెందుకు పిలవలేక పోతున్నాడు? దత్తు జరిగిన కొద్ది రోజులనుంచీ పార్వతమ్మగారు తనను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. వారూ, వీరూ, వచ్చే పోయేవారూ కూడా తనకు చెప్పినట్లే గుర్తు—"అబ్బాయీ! వారు నీకు తల్లిదండ్రులు. వారిని 'అమ్మా, నాన్నా' అని పిలిస్తే ఎంతో ఆనందపడిపోతారు. అది నీకున్నూ మంచిది" అని. తను పిలవకపోతే వారికి ఆనందం ఉండకపోవచ్చునేమో కాని, తనకు మంచిది ఎందుకు కాదు? పోనీ, పిలుద్దామా అనుకుంటే నోరు ఎవరో నొక్కిపట్టేస్తున్నట్టు, ఎవరో చాటుగా నవ్వుకుంటున్నట్టు అనిపిస్తూంది. ఎలా పిలవాలి మరి? అనుకుంటాడు చిట్టిబాబు.

'పిలుస్తాడులే, ఏదో కొత్తగా? రెండు రోజులుఆగితే వాడే అలవాటయి నేర్చుకుంటాడులే. "అమ్మా" అని ఆప్యాయంగా పిలుస్తాడులే అనుకుంటూనే, రెండేళ్ళు నిండుతున్నవే. పిల్లాడు ఒక్కసారయినా పిలవాలని తలచడే? పిలిచి అంతులేని నా మనోవ్యథ అంతం చెయ్యడే? వారూ, వీరూ చెప్పినా చెవిని పెట్టడే? ఇంత పెంకితనమేమిటో ఈ పిల్లాడికి?' అని తొక్కులాడుతూంది పార్వతమ్మ.

పిల్లాడు పిలవడన్న దిగు లెక్కువయి, దిగులు దిగమింగలేక నలుగురు అమ్మలక్కల దగ్గిరా వెలిగక్కి ఇంటి గుట్టు రచ్చకీడ్చింది. రచ్చ కెక్కిందేదీ రభస కాక మానదని చిట్టిబాబు పార్వతమ్మల ఆంతరంగిక సమస్య నలుగురి నోళ్ళలోను నానుడు ప్రారంభించింది.

"పాతికవేల ఆస్తిని కట్టబెడితినే. పిల్లనిచ్చి పెళ్ళి చేసితినే. అనుభవించమని చేరదీసితినే, 'అమ్మా' అని పిలిస్తే నోటి ముత్యాలు రాలుతాయటమ్మా!" అని అయినవారికి కానివారికి, ఇంటికి వచ్చేపోయేవారికి పార్వతమ్మగారు తన బాధ చెప్పుకునేది. ఆమె బాధ చూడలేక, కాదంటే ఆమె మెప్పుకోసం, ఆమె ముందే చిట్టిని మందలించి వెళ్ళేవారా పెద్ద మనుష్యులు. చెప్పినంత సేపూ చెవులప్పగించి వినటం తప్ప చిట్టి కూడా మరేమీ చేసేవాడు కాడు. పార్వతమ్మకు ఎదురుగా మాట అన సాహసించేవాడు కాడు. చిట్టి మౌనంతో పార్వతమ్మకు చిరాకు వేసేది. పిలవడన్న దుగ్ధ ప్రబలిపోయేది. ఎందుకు పిలవడన్న పట్టుదల హెచ్చింది.

నలుగురూ మెచ్చి మంచిది, చెయ్యమన్న పని చెయ్యాలని ఈమధ్యకాలంలో చిట్టి చాలాగా ప్రయత్నించాట్ట. కాని, అనురాగం, ఆత్మీయత మృగ్యమైన వాతావరణం చిట్టి ప్రయత్నాన్ని చిగిరించకముందే త్రుంచివేసింది. చిట్టి తనను పిలవకపోయినకొద్దీ మరీ కుంగిపోయేది పార్వతమ్మ. ఆమెకు బలీయమైన మాతృవాంఛ ఏవిధంగానైనా నెరవేర్చుకోవాలన్న పట్టుదల పెరిగింది. తన చేత, తనమాట పిల్లాడిమీద ఏవిధంగా ప్రతిఫలిస్తుందో అన్న విచారం కూడా విస్మరించింది.

"ఆస్తికోసం వచ్చాడుకానీ, అమ్మకోసం కాదుగా? పిడికెడు బిచ్చం వేస్తే 'అమ్మా' అని నోరారా పిలుస్తాడే బికారి! వీడికి ఆస్తిఅంతా కట్టబెట్టినా అంటనట్టు ఉంటాడు. ఎరక్కపోయి తెచ్చుకున్నాను వెధవసంత" అన్న సూటీపోటీ మాటలకు శక్తిమేరకు ఇన్నాళ్ళనుండి తట్టుకున్నాడు చిట్టిబాబు. వయస్సు పెరిగేకొద్దీ పార్వతమ్మ సాధింపులు చిట్టిలో మేల్కొంటున్న వ్యక్తిత్వానికి పదునుపెట్టాయి. గత నాలుగు సంవత్సరాలనుండి పార్వతమ్మ నోటికి జడిసి, ఆవిడ ముందు నోరు కదిపేవాడు కాడు. కాని, ఈనాటి చిట్టిబాబు యువకుడు. స్వాభిమాని. మాట సహించని మనస్తత్వం కలవాడు.

"నాకు అమ్మా, నాన్నా ఎలాగూ ఉన్నారు. ఆస్తి లేదు కనక దానికోసమే వచ్చాను. నీవయినా 'ఇంత' ఆస్తి ఇస్తానని పెంచుకున్నావేకాని, నేను పిలిచి ఇస్తానని ముందు చెప్పలేదు. బికారి 'అమ్మా' అని పిలిస్తే వాడి చేతే పిలిపించుకో. నేను పిలవటం లేదన్న చింత పెట్టుకోకు" అని ఓరోజు జరిగిన ఘర్షణలో పెల్లగా చెప్పాడు చిట్టిబాబు.

'బెదిరిపోయే పిల్లాడు ఎదిరించి మాట్లాడుతున్నాడు! ఒక మాట అంటే రెండు ఎక్కువే వర్షిస్తున్నాడు! ఇటువంటి వాడినెలా సరిదిద్దుకో రావాలిరా, భగవంతుడా!' అని కుమిలిపోయేది పార్వతమ్మ.

పరిస్థితులకయినా కనీసం పట్టువిడుపు లుంటాయేమో? చిట్టిబాబు కళాశాల చదువుకోసం హైదరాబాదుకు తరలివెళ్ళాడు. ఒక సంవత్సరం కొత్త సంఘటన ఏదీ లేకుండా గడిచిపోయింది. కాని, పార్వతమ్మమాత్రం కోడలిని తెచ్చుకోవాలని, పట్నంలోనే చిట్టివద్ద ఉండాలని, చిట్టిని తనకు దగ్గిర చేసుకోవాలని సంవత్సరమంతా ఆలోచించుకుని మకాం పట్నానికి మార్చింది.

పార్వతమ్మ ఎత్తు మనుష్యులను కలపక పోగా మనస్సులు కూడా కలియలేదు. భార్య కాపరానికి వచ్చిన దగ్గిరనుండి అవసరాలన్నీ భార్య కమల ద్వారానే జరిపించుకునేవాడు చిట్టి. ఎంతో అవసరం అయితేనే తప్ప పార్వతమ్మ రంగనాథంగార్లతో మాట్లాడేవాడు కాడు. దగ్గిర ఉండి పిల్లాడిని దగ్గిర చేసుకుందామన్న పార్వతమ్మ ఆశ అడియాస అయిపోయింది. ఆవిడ ఆవేదనకు అంతులేకుండా పోయింది. పరిష్కారం ఎలాగో అంతు పట్టదు. రంగనాథంగారు అసలే అదో రకం. ఏ విషయం పట్టించుకునే వ్యక్తి కాదు. "చేసుకొన్న చేసినదానికి చింతించి లాభం లేదు. ఏది ఎలా జరగాలో కాలమే నిర్ణయించేది" అంటాడు ... పతిదేవుల ఈ విషయమై ... ఆశ పార్వతమ్మగారి ...

పందెంలో ఓడుతున్నకొద్దీ ఇలా ... పిస్తూంది. అలాగే తీరని కోరికలు కూడా ... తన్నగా ఉండనియ్యవేమో? తను చేసే ప్రయత్నాలన్నీ విఫలమవుతూన్నకొద్దీ చిట్టిబాబు పార్వతమ్మకు మనోవ్యాధిలా అయిపోయాడు. కనీసం కోడలు పిల్లతో ... చెప్పిస్తే ప్రయోజనం ఉంటుందేమోనని ... కమలతో ప్రస్తావించింది. "అమ్మాయీ! పిల్లా జెల్లా ఎవరూ లేరాయె. కానివారంతా ఆస్తికోసం ... చిట్టిని చేరదీశాను. నేను పోయిన ... వాత మా కింత పిండప్రదానం చేస్తాడని, మా ... పెట్టేవాడనేకదా? నీవే చెప్పు, పిల్లనిచ్చి పెళ్ళి కూడా చేశానా, మరి వాడి కింక ఏం లోటు చేశానని ... 'అమ్మా' అని పిలవడు? ఒక్కసారి పిలిస్తే వాడి సొమ్మేం పోతుంది? నేనేం పాపం చేశానని? నీవయినా వాడికి ఒక్కసారిచెప్పి చూడు, తల్లీ" అని ప్రాధేయపడింది.

"మీ రంతగా చెప్పాలా, అత్తయ్యా! నాకు ... యుడూ మీ బాధ? కాని, వారెందుకలా ప్రవర్తిస్తున్నారో నేను అర్థం చేసుకోలేకపోతున్నాను. అయినా ... నుంచి ఈ పని జరుగుతుందని వారు ... ప్రయత్నించి చూస్తాను. ఫలితం లేకపోతే మా ... తప్పు పట్టవద్దు మరి" అని తన గదిలోకి ... పోయింది కమల.

ఆ రాత్రి పడుకోబోయే ముందు భర్తను ప్రశ్నించింది. "ఏమండీ! మిమ్మల్ని ఒక విషయం అడగవచ్చునా?"

"అడగండి! ఆలస్యమెందుకు?"

"ఏమీలేదు. మీరు అత్తయ్యను 'అమ్మా' అని, మామయ్యగారిని 'నాన్నా' అని ఎందుకని పిలవరు? మీరు కావాలనే పిలవకుండా ఉన్నారని నేను అనుకోను. కాని, మీరే ఆ విషయంలో శ్రద్ధ చూపించలేకపోతున్నారేమో? పాపం అత్తయ్య ఎంతగానో దిగులు పడుతూంది ఈ విషయమై."

"సరే! ఇక రాయబారంలోకి దిగిందన్నమాట వ్యవహారం. ఎలాగూ ప్రస్తావన తెచ్చావు కనక నా మాటేమిటో కూడా ఓపిగ్గా విను. చెపుతాను. ... కున్నట్టుగా నేను కావాలని వారినిలా క్షోభ పెట్టటం లేదు. అది నా ఉద్దేశ్యం కూడా కాదు. 'అమ్మా, నాన్నా' అని వారిని పిలవాలనీ, వారికి అదే ఆనందమయితే దానిని వారికి చేకూర్చాలనీ ఇన్నాళ్ళూ ప్రయత్నం చేస్తున్నానంటే హాస్యాస్పదంగానే ఉంటుందేమో? కాని ఎన్నోమార్లు 'అమ్మా, నాన్నా' అన్న పదాలు నా ...

**విజయ**

చివరిదాకా వచ్చి ఎవరో నొక్కి వేస్తున్నట్టు ఆగిపోయేవి నాకు తెలియకుండానే. ఎవరో నవ్వుతున్నట్టుగా నాలో నేనే భావించి కుంచించుకుపోయాను. కారణం ఇదమిత్థంగా చెప్పలేను కాని, పద్నాలుగేళ్ళు పెరిగి, అంత వరకు ఎరగని వ్యక్తులకు కుమారుడనయి, 'అమ్మా' అని, 'నాన్నా' అని పిలవాలంటే ఎందుకో ఓ విధమైన బలహీనత నన్ను ఆవహించి, అడ్డు పెడుతూంది. బహుశా పెంపకంద్వారా దూరమయిన అనురాగము, ఆప్యాయత నాకు ఇక్కడ లభించకపోవటమే పెద్ద కారణం కావచ్చు. చిన్నతనంలోనే పెంచుకుని పెద్దచేసి ఉన్నా ఈ పిలవ లేకపోవటమన్న ప్రశ్న ఉదయించి ఉండేది కాదేమో! ఏనాటికయినా ఈ నాలోని బలహీనత నిర్జించుకోగలనో లేదో వేచి చూడవలసిందేకాని ప్రస్తుతంలో నానుంచి ఇంతకు మించిన మార్పు రాగలదని నేను విశ్వసించలేక పోతున్నాను."

"అబ్బ! ఓ చిన్న ఉపన్యాసం ఇచ్చారు. మీలో ఇంత

## ఈజన్మ కిది చాలు

సంఘర్షణ జరుగుతున్నదని నేను ఇన్నాళ్ళూ ఊహించలేక పోయాను. జరిగిన దానికి చేసేదేమీ లేదు. నేను ఎలాగూ రెండు రోజుల్లో వెడుతున్నానా? తిరిగి జాబుతో వచ్చే సరికి మీరూ అత్తయ్యా ఒకటయిపోవాలి. నా కదే ఆనందం." ఏమంటారన్నట్టు భర్తవైపు చూచింది కమల.

"ఏమంటారు? శ్రీమతిగారి సలహా శ్రీవారు చిత్తగిస్తారు. వీలున్నంతవరకు ఆచరిస్తారు."

• • •

కమల పుట్టింటికి వెళ్ళి ఆరుమాసాలయింది. ఈమధ్య కాలంలో ఇంట్లో మార్పు చెందుతున్న పరిస్థితులు, వ్యక్తుల నడతలు శ్రద్ధగా పరికిస్తూనే ఉన్నాడు తండ్రి. తన కిష్టమైన పదార్థాలు చెయ్యటం, తనను అడగనిదే ఏమీ చెయ్యకపోవటం, తన మాటకు విలువ ఇయ్యటం, ఆస్తిపాస్తులు అప్పగించటం వగైరాలు ఆకళింపు చేసుకుంటూనే ఉన్నాడు. ఇటువంటి విషయాల్లో పార్వతమ్మగారిలో గల నేర్పరితనము, విజ్ఞత చిట్టిబాబులో ఒక విధమైన మార్పుకు దోహదం అయ్యాయి. 'అమ్మా' అని పిలవటం తప్పితే, మిగతా అన్ని విషయాల్లోను ఉభయుల మధ్య ఏకీభావం ఉంటూనే ఉంది. ఉభయుల మధ్య సంభాషణాక్రమం సరళంగా, నిండు హృదయంతో సాగుతున్నది. చిట్టి ఇన్ని రోజుల మాదిరి అంటీ అంటనట్టు అసలే ఉండటం లేదు. ఈ మార్పుకే పార్వతమ్మ చాలాగా సంబరపడేది.

పార్వతమ్మ తనలో తెచ్చుకున్న మార్పుతోపాటు, చిట్టిబాబులోనూ 'తండ్రి' అన్న మరో వ్యక్తి ఈ ఆరు నెలలనుంచి మేలుకొంటున్నాడు. తను తండ్రి కాబో తున్నానని తెలిసినప్పటినుండీ అతని ఆలోచనా పద్ధతి మారిపోయింది. 'తను తండ్రి అవుతాడు. తన కొడుకు, తనను "నాన్నా" అని, కమలను "అమ్మా" అనిపిలుస్తాడు. తనకో విశిష్టమైన స్థానాన్ని, తన వ్యక్తిత్వానికో అర్థాన్ని ఇస్తాడు. ఎంతటి తియ్యనయిన అనుభూతి! మరి ఆ ఆనందాన్నేగా తను పార్వతమ్మ రంగనాథం గార్లకుఇవ్వలేకపోయింది ఇన్నాళ్ళుగా? అయినా వారెంతో అభిమానంగా, ఆప్యాయంగా ఉంటూనే ఉన్నారే! తనను కూడా తన బాబు పిలవకపోతే తనూ క్షోభపడతాడా? ఆ బాధ తను భరించగలడా? లేదు. తన కంత శిక్ష భగవంతుడుఎన్నటికీ విధించడు. తన బాబు తనను "నాన్నా" అని పిలుస్తాడు. తన ఒడిలో ఆడుకుంటాడు. తను, తను కూడా 'అమ్మా' అని, 'నాన్నా' అని పిలవాలి. పాపం పెద్దతనంలో వారికి హృదయక్షోభ కలిగించకూడదు' అని ఎన్నోమార్లు చిట్టి చేసుకున్న నిర్ణయాలన్నీ ఆచరణలో నీరుగారిపోయేవి.

ఆ మధ్యాహ్నం భోజనంచేసి ముందు గదిలో పేపరు చూసుకుంటున్నాడు చిట్టిబాబు. "టెలిగ్రాం సార్" అన్న పోస్టుమన్ పిలుపుతో ఒక్క అంగలో బయటికి వచ్చి టెలిగ్రాం అందుకున్నాడు.

"మగశిశువు. తల్లి, పిల్లవాడు క్షేమం."

"అమ్మా!" ఒక్కకేక పెట్టాడు ఆనందం పట్టలేని చిట్టిబాబు.

"అమ్మా, నాకు కొడుకు పుట్టాడమ్మా! నాన్నా, మీకు మనుమడు కలిగాడు, నాన్నా!" అని గంతులు వేశాడు. అతనిలోని పుత్రప్రేమ, అతను ఇన్నేళ్ళుగా ప్రయత్నించి సాధించలేకపోయినదాన్ని అతనిచేత చేయించింది. తెలియని తియ్యని అనుభూతిలో తేలి పోయాడు.

పార్వతమ్మ పరవశించిపోయింది. పొంగిపోయింది ఆ మాతృహృదయం. "ఈ జన్మ కిది చాలు! నాకోర్కె నెరవేరింది. నా బాబు నన్ను 'అమ్మా!' అని నోరారా పిలిచాడు. ఏమండీ, విన్నారూ? నా బాబు నన్ను 'అమ్మా' అని పిలిచాడండీ. మీకు మనమడు కలిగాడండీ." భర్త వద్దకు పరుగున వెళ్ళి చెప్పింది పార్వతమ్మ. ఒకేమారు రెండు సంతోషమయిన సంఘటనలు. పొంగివచ్చే ఆనందం అరికట్టలేక తృప్తిగా పైపంచెతో కన్నుల తడి అద్దుకున్నారు రంగనాథంగారు. ★

చెరువుగట్టున తరువు నీడన

ఫోటో—నవాబ్ పర్హతుల్లాఖాన్ (మద్రాసు-5)

